18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 15 ఫిబ్రవరి 2025 పేజీలు 11

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్
## పథకాలు పేద ప్రజలకు వరం లాంటివి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..పేద ప్రజలకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ పథకాలు ఒక వరం లాంటివని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కాప్రా మండల ఎంఆర్ఓ కార్యాలయంలో స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి,మండల తహసిల్దార్ సుచరితతో కలిసి ఆయన 38మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ హెచ్ బికాలనీ కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,నాయకులు నేమూరి మహేష్ గౌడ్,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## 61 యేళ్ల పైబడిన విఆర్ఎల వారసులకు
# ఉద్యోగాలు ఇవ్వాలి

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య డిమాండ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో విఆర్ఎలకు పే స్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ హామీలను వెంటనే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. గతంలో విఆర్ఎలు రాష్ట్రవ్యాప్త ంగా 60 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె, పోరాటం ఫలితంగా గత ముఖ్యమంత్రి రెవెన్యూ అధికారుల సమక్షంలో వీఆర్ఏ జెఏసితో చర్చలు జరిపి జీఓ నెం.81, 85 లను విడుదల చేశాడన్నారు. రాష్ట్రవ్యా ప్తం గా ఉన్న 20,555 మంది మిగతా 2లో



## అక్రమ నిర్మాణాలపై మూసాపేట్ సర్కిల్
## టౌన్ ప్లానింగ్ అధికారుల కొరడా

- మూసాపేట్ సర్కిల్ లో 5 బిల్డింగులను సీజ్ చేసిన అధికారులు
- అక్రమ నిర్మాణ దారులపై కేసు నమోదు
- నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే చర్యలు తప్పవు : టౌన్ ప్లానింగ్ అధికారులు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూసాపేట్ సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన 5 బిల్డింగులను మూసాపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలోని కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని వసంత నగర్ లో మూడు అక్రమ నిర్మాణాలను భగత్ సింగ్ నగర్ లోని మరో రెండు అక్రమ నిర్మాణాలను సీజ్ చేసి నిర్మాణదారులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారులు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తే చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. భవన నిర్మాణదారులు తీసుకున్న అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే చర్యలు తప్పవని సూచించారు. అక్రమ నిర్మాణదారులకు ముందస్తు నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించకపోవడంతో భవనాన్ని సీజ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలో పలుచోట్ల నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## భారత్‌కే అన్మోల్ మూడో ఎడిషన్,
# హైదరాబాద్‌లో నిర్వహణ

### మహిళా విజేతలకు అవార్డులతో భారత్‌కే అన్మోల్ సంబరాలు




హైదరాబాద్,మేజర్ న్యూస్: జాతీయ మహిళా దినోత్సవం (ఫిబ్రవరి 13) సందర్భంగా పూర్తిగా మహిళలకే అంకితం చేస్తూ భారత్ కే అన్మోల్ మూడో ఎడిషన్ను గురువారం రాత్ర తాజ్ డెక్కన్ హోటల్లో ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో ఘన విజయాలు సాధించినవారిని గుర్తించి గౌరవించే భారత్ కే అన్మోల్ 2023లో న్యూఢిల్లీ లో ప్రారంభమైంది.ఈసారి కేవలం మహిళల్లో మాత్రమే విజేతలను గుర్తించి వారిని వెలుగులోకి తీసుకురావడం ద్వారా ఇది మరింత విభిన్నంగా సాగింది.ఈ అవార్డులను ప్రముఖ నటి- రాజకీయ నాయకురాలు ఖుష్బూ సుందర్ బహూకరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,జాతీయ మానవహక్కుల సంఘం (హెచ్ఆర్ఏ)ఛైర్మన్ డాక్టర్ మహమ్మద్ నిజాముద్దీన్ ముఖ్య నిర్వాహకులు, భారత్ కే అన్మోల్ సహ రూపకర్త. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజేతలకు సెల్యూట్ చేయడం, మహిళా వ్యాపారవేత్తలను గౌరవించడానికే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించినట్లు చెప్పారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, కో-క్రియేటర్ డాక్టర్ వెంకట కె.గంజాం కూడా ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. మిగతా 2లో

# ఫ్యూయల్ ఫర్ ఇండియా ప్రచారానికి, నటుడు పంకజ్ త్రిపాఠి ముఖ చిత్రం

## ● అదనపు ఖర్చు లేకుండా రిటైల్ చేయబడిన జియో-బిపిలో అధిక-పనితీరు,

## ● ఇంధనాలకు పంకజ్ త్రిపాఠి బ్రాండ్ అంబాసిడర్




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రముఖ భారతీయ సినీ నటుడు పంకజ్ త్రిపాఠితో కూడిన ప్రచారం,అదనవు ఖర్చు లేకుండా ప్రతి భారతీయుడికి అధిక పనితీరు గల ఇంధనాలను ఎలా తీసుకెళ్తోందో ప్రదర్శిస్తుంది. 100 సంవత్సరాల బిపి యొక్క ఇంధన పరిశోధన అనుభవాన్ని ఉపయోగించి,యుకే, జర్మనీలో ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన ఆర్ అండ్ డి లలో నివుణులైన సాంకేతిక నివుణుల తీవ్ర పరిశీలనలో వేలాది కిలోమీటర్లకు పైగా ఇండియన్ ఫ్యూయల్తో ఇండియన్ ఒరిజినల్ ఎక్విప్మెంట్ తయారీదారుల ఇంజిన్లను పరీక్షించడం ద్వారా జీయో బిపి-యక్టివ్ టెక్నాలజీతో అధిక-పనితీరు గల ఇంధనాలను అభివృఎద్ధి చేశారు. శుక్రవారం న్యూఢిల్లీలో పెట్రోలియం సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ తో జరిగిన ఇండియా ఎనర్జీ వీక్ 2025లో ప్రముఖ మొబిలిటీ సొల్యూషన్ ప్రొవైడర్ అయిన జియో-బిపి (రిలయన్స్ బిపి మొబిలిటీ లిమిటెడ్ యొక్క ఆపరేటింగ్ బ్రాండ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ బిపి జాయింట్ వెంచర్ )ఇంటర్నేషనల్ ఫ్యూయల్ ఫర్ ఇండియా ప్రచారాన్ని ప్రారంభించారు. డీజిల్ 4.3% వరకు పెరుగుతున్న మైలేజ్ ప్రయోజనాన్ని అందిస్తుంది .పెట్రోల్ కీలకమైన ఇంజిన్ భాగాల ను10 రెట్లు శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతూ, అధిక-పనితీరు గల ఇంధనాలు రవాణాయేతర విభాగం తో పాటు అన్ని రకాల వాణిజ్య ప్రైవేట్ వాహనాల లో పనిచేస్తాయి,ఇంజిన్ వేర్, టియర్ను తగ్గించడానికి, ఇంధన ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచడానికి,ఇంజిన్ భాగాలలో ధూళి రద్దీ కారణంగా షెడ్యూల్ చేయని నిర్వహణ అవసరాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. టెక్నాలజీ ద్వారా ఆధారితమైన,ఇంధనాలు హానికరమైన ధూళి పేరుకు పోవడాన్ని నిరోధిస్తాయి,ఉన్నతమైన ఇంజిన్ పనితీరును మెరుగైన ఇంధన సామర్థ్యాన్ని నిర్ధారిస్తాయి, కీలకమైన ఇంజిన్ భాగాల జీవితకాలాన్ని కూడా పొడిగిస్తాయి. ఈ యాక్టివ్ టెక్నాలజీని ప్రత్యక్షం గా చూడటానికి దేశానికి సహాయపడటానికి, జియో-బిపి న్యూఢిల్లీలో జరిగిన ఇండియా ఎనర్జీ వీక్ 2025లో వినూత్నమైన స్ప్లిట్ ఫ్యూయల్ కార్ను ఆవిష్కరించింది. వాహనం యొక్క 6-సిలిండర్ ఇంజిన్ యొక్క వివిధ భాగాలకు శక్తినిచ్చే రెండు ఇంధన ట్యాంకులను స్ప్లిట్ ఫ్యూయల్ కార్ స్పష్టంగా గుర్తించింది. యాక్టివ్ టెక్నాలజీ మరియు సాధారణ పెట్రోల్తో జియో-బిపిలో అధిక-పనితీరు గల పెట్రోల్ ఎలా భిన్నంగా పనిచేస్తుందో ఇది పారదర్శకంగా ప్రదర్శిస్తుంది. ప్రదర్శన సాధారణ పెట్రోల్ కోసం కీలకమైన ఇంజిన్ భాగాలపై అధిక నిక్షేపాలు ఏర్పడటాన్ని చూపించింది, ఇది అనివార్యంగా తక్కువ ఇంధన సామర్థ్యానికి దారితీస్తుంది. ఇంజిన్ ఒకే పరిస్థితులలో ఒకే కారులో నడుస్తుండటంతో, యాక్టివ్ టెక్నాలజీ ఆధారిత ఇంధనాలతో పనిచేయడం వల్ల కలిగే ప్రయోజనానికి ఇది నిదర్శనం.మరిన్ని అందించాలనే జియో-బిపి నిబద్ధతకు అనుగుణంగా, జియో-బిపి అధిక-పనితీరు గల ఇంధనాలను ప్రజాస్వామ్యం చేయడానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క ఇంధన సరఫరా గొలుసును ఉపయోగించుకుంటోంది. ఈ ఇంధనాలు వినియోగదారులకు ఎటువంటి అదనవు ఖర్చు లేకుండా 1875 కి పైగా దేశవ్యాప్తంగా ఉన్న జియో-బిపి మొబిలిటీ స్టేషన్లలో బేస్ ఆఫర్గా అందుబాటులో ఉన్నాయి.

# మాకు ప్రభుత్వమే న్యాయం చేయాలి : ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: చట్టబద్ధంగా కొనుగోలు చేసిన తమ ప్లాట్ లను ( 1984 నుంచి ) కొందరు రాజకీయ నాయకులు తమకి దక్కకుండా అన్యాయం చేస్తున్నారని ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. లక్ష్మి నారాయణ , అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ ఇతర అసోషియేషన్ సభ్యుల తో కలిసి వివరాలను వెల్లడించారు.సుమారు ఐదు వేల మంది ప్లాట్ లను కొనుగోలు చేశామని , ఈ విషయం లో కొందరు స్థానిక రాజకీయ నాయకులు తమ భూములను అన్యాయం గా ఆక్రమించుకుని తమను వేధింవులకు గురి చేస్తున్నారని వారు తప్పుడు పత్రాల ద్వారా తమ భూములను స్వాధీనం చేసుకున్నారని వాపోయారు. తాము ఈ విషయంలో కోర్టు ను హై కోర్టు ను ఆశ్రయించామని తమకు అనుకూలంగా కోర్టులు తీర్పును ఇచ్చినప్పటికీ , ఆక్రమణ దాడులు స్థానిక రాజకీయ నేతలు కొందరు వాటిని అధిగమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. తమ భూములను ఇతరులకు అక్రమంగా అమ్ముతున్నారని ఈ భూములను ఎవ్వరూ కొనుగోలు చేయవద్దని , వాటిని కొనుగోలు చేసి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ విషయం లో హైడ్రా కమిషనర్ కి పిర్యాదు చేశామని ఆయన ఇటీవల స్వయంగా సందర్శించి వివరాలు తెలుసుకుని తమకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ విషయం లో కలుగజేసుకుని తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని లక్ష్మీ నారాయణ కోరారు. ఈ మీడియా సమావేశంలో అర్.వి.రమణ మూర్తి, శ్రీనివాస్ ,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకు సామాజిక అవసరాలకు స్థలాన్ని కేటాయించండి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట జర్నలిస్ట్ కాలనీలో నివాసం ఉంటున్న స్థానికులకు సామాజిక అవసరాలకు స్థలాన్ని కేటాయించాలని శుక్రవారం జర్నలిస్టు కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాచుపల్లి తహసిల్దార్ పూల్ సింగ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో స్థానిక విలేకరులకు సర్వేనెంబర్ 334 నిజాంపేటలో అప్పటి ప్రభుత్వం లేఅవుట్ చేసి స్థలాలను ఇచ్చిందని తహసిల్దార్ కు వివరించారు. నాడు స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిన ప్రభుత్వం కాలనీ సామాజిక అవసరాలకు స్థలం కేటాయించలేదన్నారు. స్థానిక కాలనీవాసుల అవసరాల రీత్యా జర్నలిస్టు కాలనీలో నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని సామాజిక అవసరాల కొరకు కేటాయించేటట్లు చూడాలని తాసిల్దారును అభ్యర్థించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కు విజ్ఞాపనలు పంపిస్తానని తగిన నిర్ణయం తీసుకుంటామని తాసిల్దార్ జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట జర్నలిస్ట్ కాలనీ ఫౌండర్ అధ్యక్షుడు అస్కాని మారుతి సాగర్, అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్, ఎం దేవేందర్ గుప్తా, ఏ. గోవిందరావు, మేకల జీతయ్య, కోట కృష్ణారావు, కొమటి రమేష్, పితాని శ్రీనివాసరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్కే అన్మోల్ మూడో ఎడిషన్, హైదరాబాద్లో నిర్వహణ

**మొదటి పేజి తరువాయి :** భారత్ కే అన్మోల్ 2025 విజేతలు :ఉమన్ ఆఫ్ ద ఇయర్: పేరు - విభాగం1. కమల్ సింగ్ మణస్ (జాతీయ జర్నలిజం) 2. జ్యోతి (పొలిటికల్ అడ్మిన్ స్ట్రేషన్) 3. మృాఎతిక బెనర్జీ ( జర్నలిజం)4. మిజ్బ ఆగా (ఫ్యాషన్ అండ్ బ్యూటి 5. అంతుల్ అలి లుంబన( యంగ్ జర్నలిస్టు) 6. రూపా మాగంటి( ఎంటర్ పెన్యూర్) 7. కర్నే శిరీష( ఎంటర్ పెన్యూరు) 8. ముఫీద బేగం (ఫిలంత్రోపీ) 9. అనన్య గడ్డం ( ఉమెన్ ఎంటర్ పెన్యుర్) 10. మమత మొహంతా ( పొలిటిక అడ్మిన్ స్ట్రేషన్) 11,చాందినీ శర్మ (ఫ్యాషన్ అండ్ బ్యూటీ) 12. ప్రొఫెసర్ డా. సుమన శ్రీనివాసన్( ఉమెన్ ఎంటర్ పేన్యూర్) 13. డా.నజఫీ బేగం( మెడికల్ మేనేజ్ మెంట్ 14.కే. లీలలక్ష్మా రెడ్డి( గ్రీన్ రెవల్యూషన్) 15. వీణ శ్రీవాణి( మ్యూజిక్) 16. డా. ఎమ్.వి చంద్రమతి( లా అడ్మినిస్ట్రేషన్) 17. సి ఎచ్. ఆశ్లేష రెడ్డి(సోషియల్ ఎంపార్ మెంట్) 18. కె. రత్న ప్రభ,(ఐఎఎస్ -రిటైర్డు) గుడ్ గవర్నెన్స్ 19. లిఖిత కుప్పిలి( యాంకరు)20.అవని వీరమ నేని (కార్ రేసింగ్) 21. లక్ష్మి రావ్( మెడికల్ అండ్ ఎంటర్టన్మెంట్) 22. నీహారీ మండలి( మెడికల్ సపోర్ట్ అండ్ రెస్యూ మెనెగ్మెంట్) 23. లోరెట్ట నడార్(ట్రావెల్ అండ్ హాస్పిటలిటీ) 24. ఎండీ. నసీమా బేగం( లీగల్ అడ్మినిస్ట్రేషన్) 25. జీ. శుభాషిణి (మెడికల్ జర్నలిజం అండ్ యాంకరింగ్) 26. మహ్మద్ ఉమెర( యంగ్ ఎంటర్ పెన్యర్) 27. డా. పాలకూరి లక్ష్మి (మెడికల్ మేనేజ్ మెంట్ - బర్న్ ప్లాస్టిక్ సర్జరీ) లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు: పద్మశ్రీ డా.జీ పద్మాజా రెడ్డి, డా. జరిన బేగం( హెల్త్ అండ్ బ్యూటీ)

## 61 యేళ్ల పైబడిన విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**మొదటి పేజి తరువాయి :**విఆర్వోల్లో డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్స్, ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్స్, పదవ తరగతి లోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేటర్స్, రెవెన్యూ శాఖతో పాటు, మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యా, వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 16,758 మంది విఆర్ఎలను ప్రభుత్వం సర్దుబాటు చేసిందన్నారు. మిగతా 3,797 మంది విఆర్ఎ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 15 నెలలుగా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన నిరుద్యోగుల విలేకర్ల సమావేశానికి జేఏసి చైర్మన్ నీల వెంకటేష్, వీఆర్ఏ వారసుల జేఏసీ అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా ఆర్. కృష్ణయ్య హాజరై మాట్లాడారు.జీఓ నెం. 81, 85 ప్రకారం వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వస్తాయన ఆశతో 15 నెలలుగా వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారన్నారు. జీఓలు ఇచ్చిన తర్వాత ఉద్యోగం రాకపోతుందా అని కొందరు, తండ్రి ఉద్యోగం కోసం అన్నదమ్ములకు సిటిల్ మెంట్ కోసం అప్పులు చేసి తమ సోదరులకు లక్షల రూపాయలు వాటా క్రింది ఇచ్చారు. ఉద్యోగం రాక చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా, మానసికంగా వీఆర్ఏ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన చెందారు. కొందరు మానసిక ఒత్తిడి తట్టుకోలేక అత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 456 మందికి పైగా విఆర్ఎలు మరణించారు. ఇంకా అనేకమంది విఆర్ఎలు అనారోగ్యాలకు గురవుతున్నారు. పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులను, రెవెన్యూ, అధికారులను కలిసి దండం పెట్టి సమస్యలు విన్నవించినా ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన కనిపించలేదని అన్నారు. గత 15 నెలలుగా 20,555 మంది చేసే రెవిన్యూ పనులను ప్రస్తుతం 3,797 మంది విఆర్ఎలు చేస్తున్నారు. 61 సం॥ల విఆర్ఎ వారసులకు ఉద్యోగం ఇవ్వడం ఫలితంగా చదువుకున్న యువత, అనుభవం అర్హతలున్న వారు రెవెన్యూ వ్యవస్థలోకి వస్తారన్నారు. దీని ఫలితంగా ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని చెప్పారు. పైగా వీరికి ఇవ్వడం వలన 3793 వుండి నిరుద్యోగులకు ఉద్యగాలు ఇచ్చినట్లు అవుతుందని ముఖ్యమంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నిరుద్యోగ వీఆర్ఏ ,వీఆర్వోలు, బీసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ వార్షికోత్సవ వేడుకలకు ఎం.పి ఈటల రాజేందర్కు ఆహ్వానం



దుండిగల్ మేజర్ న్యూస్ : 19 వార్డ్ మాజీ కౌన్సిలర్ బి బుచ్చి రెడ్డి, దేవస్థాన కమిటీ సభ్యులు శుక్రవారం మల్కాజ్గిరి ఎం.పి ఈటెల రాజేందర్ ని కలిశారు. ఈ సందర్బంగా 19, 20, 21వ తేదీలో దుండిగల్ మున్సిపాల్టీ బౌరంపేట్ ఇందరమ్మ కాలనీలోని జరగనున్న శ్రీశ్రీశ్రీ దాసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి వారి 3వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృఎష్ణారెడ్డి, ఎలసాని యాదగిరి యాదవ్, బీజేపీ నాయకులు గోనె మల్లారెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, జంగం శివకుమార్, అందె అశోక్, గౌటికే శివ కుమార్, వంశీ కృఎష్ణ, కోలా సూర్య చందర్ రావు (సూర్య దినపత్రికరిపోర్ట్ )సిహెచ్ నరేష్, కొమ్ము కృఎష్ణ, బాలగారి మల్లేష్, బాలకృఎష్ణ, దుండిగల్ బీజేపీ నాయకులు ఆకుల విజయ్, అనిల్ ముదిరాజ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన అంతర్జాతీయ సదస్సు

## దేశ, విదేశీ నిపుణుల ప్రసంగాలు, భవిష్య సవాళ్లపై లోతైన అవగాహన





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాదులో ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు ఫార్మాస్యూటికల్, ఆరోగ్య శాస్త్రాలలో సమగ్ర ధోరణులు అనే అంశంపై నిర్వహించిన మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం విజయవంతంగా ముగియడమే గాక, ప్రపంచ ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగంలో చెరగని ముద్ర వేసింది. డాక్టర్ రెడ్డీస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ళ వెంకటేశ్వర్లు, కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్ సీవో) డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ.రామ్ కిషన్ తదితరులు ఈ సదస్సును ప్రారంభించారు.వారి స్ఫూర్తి దాయక మైన మాటలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ నిపుణులు, పరిశోధకులను ఒకచోట చేర్చిన వేదికగా నిలిచాయి.మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో ఔషధ, ఆరోగ్య శాస్త్రాల అభివృద్ధి చెందుతున్న అంశంపై లోతైన అవగాహన అందించిన ప్రముఖ వక్తలకు ఆతిథ్యం ఇచ్చింది. తొలిరోజు డాక్టర్ రెడ్డీస్ సీనియర్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ పరిమళ్ మిశ్రా, నైపర్ హైదరాబాద్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాస్ నండూరి, పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు వినోద్ కుమార్, రాజ్ కుమార్, క్రొయేషియాలోని సెంటర్ ఫర్ ఇన్ఫర్మేటిక్స్ శాస్త్రవేత్త డాక్టర్ జురికా నోవాక్ ఆలోచింపజేసే ప్రసంగాలు చేశారు. రెండు రోజు కూడా ఇదే ఒరవడి కొనసాగింది. మలేషియాలోని ఐఎంయూ వర్సిటీకి చెందిన డాక్టర్ త్యాగరాజన్ మాధేశ్వరన్, బిట్స్ పిలానీకి చెందిన ప్రొఫెసర్ అనిల్ కుమార్, అమెరికాలోని చాప్ మన్ వర్సిటీ ప్రొఫెసర్ కెపరాంగ్, శ్రీలంకలోని వాయంబా విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ ఎస్.జీవతయపరన్, కాలిఫోర్నియాలోని సైట్ఎక్స్ థెరప్యూటిక్స్ నుంచి డాక్టర్ రాఘవ శ్రీరమణేని నేతృత్వంలో ఆకర్షణీయమైన చర్చలు జరిగాయి. చివరి రోజున,ఈ సదస్సు ఐఈఎఫ్ఆర్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఉదయ్ సక్సేనా, ఎన్వేద థెరప్యూటిక్స్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీకాంత్ రామచంద్రన్, దక్షిణ కొరియా నుంచి ప్రొఫెసర్ గంగరాజు గెడ్డా, పూణే నుంచి ప్రొఫెసర్ చిన్మోయ్ పాత్రా వంటి ప్రఖ్యాత నిపుణులు ఆరోగ్య సంరక్షణ,ఔషధ ఆవిష్కరణల భవిష్యత్తు పై అద్భుతమైన అంతర్దృష్టులను పంచుకున్నారు. ఈ సదస్సు నిర్వాహకుడు డాక్టర్ ప్రతీక్ పాఠక్ మాట్లాడుతూ, 60కి పైగా మౌఖిక ప్రదర్శనలు, వందకు పైగా పోస్టర్ ప్రదర్శనలు, 15 మంది నిపుణుల ఉపన్యాసాలు జరిగినట్లు తెలిపారు. విద్యా, శాస్త్రీయ అంశాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించామన్నారు. ప్రపంచ జ్ఞాన సమ్మేళనంగా నిలిచిన ఈ సదస్సులో అమెరికా, క్రోయేషియా, మలేషియా, శ్రీలంక, దక్షిణ కొరియా, భారతదేశం నుంచి విభిన్న శ్రేణి వక్తలు పాల్గొన్నారని డాక్టర్ ప్రతీక్ తెలిపారు. మూడు వేర్వేరు దేశాలతో పాటు మనదేశంలోని ఆరు రాష్ట్రాల నుంచి 450 మంది హాజరైన ఈ సదస్సులో ఆరోగ్య సంరక్షణ, ఔషధ పురోగతిపై సార్వత్రిక ఔచిత్యాన్ని, పెరుగుతున్న ఆసక్తిని నొక్కి చెప్పిందన్నారు. ఈ అంతర్జాతీయ సహకారం గొప్ప చర్చలు, కొత్త ఆలోచనలు, పరిశ్రమ యొక్క భవిష్యత్తును రూపొందించే సవాళ్లు, అవకాశాల గురించి లోతైన అవగాహనను పెంపొందించినట్లు పేర్కొన్నారు.అంతేగాక,జ్ఞానాన్ని పంచుకోవడానికి, ఆలోచనల మార్పిడికి, ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును రూపొందించే సహకారాలను పెంపొందించడానికి ఒక పరివర్తన వేదికగా తోడ్పడినట్లు ప్రతీక్ వివరించారు. ఈ సదస్సు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.చివరిగా,ఓరల్, పోస్టర్ ప్రజెంటేషన్ విజేతలకు బహుతులు, వారిని ఎంపిక చేసిన ప్యానల్ కు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు.

## ఎస్సి వర్గీకరణ రద్దు చేయాలంటూ డా. బి ఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద మాలల భారీ నిరసన

### మాలమహానాడు జాతీయ అధ్యక్షులు డా. వి ఎల్ రాజు




సైఫాబాద్ / మేజర్ న్యూస్ : ఎస్సి వర్గీకరణ చేపట్టిన రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వ అసెంబ్లీ తీర్మాణాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం (14న ) తెలంగాణ వ్యాప్తంగా పిలువు ఇచ్చిన ఆందోళనల్లో భాగంగా, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు, వి ఎల్ రాజు నేతృత్వంలో ట్యాంక్ బండ్ లోని అంబెద్కర్ విగ్రహం వద్ద మహానాడు కార్యకర్త లు పెద్దఎత్తున పాల్గొని తమ నిరసన వ్యకం చేశారు. కార్యక్రమం లో ఎస్సి వ్యతిరేక పోరాటసమితి, జాతీయ చైర్మన్, సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్, సమితి జాతీయ వర్కింగ్ చైర్మన్, పబ్బతి శ్రీకృష్ణ, మాలమహా నాడు, మాల మహానాడు జాతీయ కార్యదర్శి, సంకు శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జే ఎన్ రావు లు మాట్లాడుతూ, మెజారిటి జనాబా ఉన్న మాలలను ప్రభుత్వం తక్కువ జనాభా గా చూపి, వర్గీకరణ పేరుతో మాలలకు తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాలల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మాలజాతికి వెన్నుపోటు పోచారన్నారు. తెలంగాణ అసెంబ్లీలో మాలల పక్షాన వర్గీకరణకు వ్యతిరేకంగా ఘళం వినిపించాల్సిన మాల మంత్రులు, ఎమ్మెల్యే లు రేవంత్ రెడ్డికి అమ్ముడు పోయి మాల జాతిని నమ్మించి గొంతు కోశారని నిప్పులు చేరిగారు. జాతికి మోసం చేసిన మాల ప్రజా ప్రతినిధులు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేసి, జాతికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ మాలల భవిష్యత్ ను ఛిద్రం చేశారని, బిజెపి, కాంగ్రెస్, ఆర్ ఎస్ ఎస్, ఎం ఆర్ పి ఎస్ లు కలిసి అత్యధిక శతంగా ఉన్న మాలలను తక్కువగా చూపి, రిజర్వేషన్ లను గంపగుత్తగా మాదిగలకు కట్టబెట్టరన్నారు. మాల సామాజిక వర్గ ప్రజాప్రతినిధులు, రిజర్వేషన్ ల విషయం లో ఘోరంగా విఫలం అయ్యారని, మాదిగలకు, మంద కక్రిష్ణ కు తొత్తులుగా మారారని, తక్షణమే తమ పదవులలు రాజేనామాలు సమర్పించి జాతికి బహిరంగంగా క్షమాపణలు కోరాలని వారు డిమాండ్ చేసారు.

## ప్రజా సమస్యల పరిష్కరించడంలో ముందు ఉండాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పార్టీ శ్రేణులు పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉండాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం మేడ శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వ కలిసి అయన ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ శ్రీనివాసరావును శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, 7వ డివిజన్ అధ్యక్షులు ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, సుబ్బి రామిరెడ్డి, రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జాతికి ద్రోహం చేసిన, కాంగ్రెస్ అంతం, మాలల పంతం

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ



హైదరాబాద్/ మేజర్ న్యూస్: ఎస్సి వర్గీకరణ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో రేవంత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ట్యాంక్ బండ్ వద్ద డా. బి ఆర్ అంబెద్కర్ విగ్రహం వద్ద వర్గీకరణ కు వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమం లో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, ఎస్సి వర్గీకరణ జాతీయ వర్కింగ్ చైర్మన్ పబ్బతి శ్రీకృష్ణ హాజరయ్యారు. బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జాతీయ చైర్మన్ వడ్లమూడి స్వరప్ తో కలిసి పబ్బతి మీడియా తో మాట్లాడారు. రాష్ట్ర జనాభా లెక్కల్లో మాల కులస్తులను తక్కువ చేసిన రాష్ట్ర ప్రభుత్వం, బీజేపీ పార్టీ ఏది చేయమని ఆదేశాలు ఇస్తే వాటిని పాటిస్తూ, మాల మాదిగలే కాకుండా ఇతర ఎస్సి కులాల మధ్య వర్గీకరణ చిచ్చు పెట్టిన రేవంత్ సర్కార్, బీజేపీ ని ఓడించాలని పిలువు నిచ్చారు. కొంతమంది మాల సంఘాల పేరుతో కొనసాగుతున్న నాయకులు, ప్రభుత్వం మాలలను చంపుతున్నా నోరుమూసుకుని ఉండటం అనేది అత్యంత శోచనీయమన్నారు. ఈ సారి జరగబోయే జనాభా లెక్కల్లో అందరూ కూడా మాల అని రాయించుకోవాలని అప్పుడే మాలలకు న్యాయం జరుగుతుందన్నారు. లేకపోతే చరిత్ర లో మాల లు అంతరించి పోయే ప్రమాదం ఉందని శ్రీకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ, తెలంగాణా లో కాంగ్రెస్, ను ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, బీజేపీ, పార్టీలను మాలలు ఓడించి తమ సత్తా చూపాలని. అదేవిదంగా వర్గీకరణ కు వ్యతిరేకంగా న్యాయ పోరాటం కూడా చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ జె ఎల్ రావు రాష్ట్ర కమిటీ మహిళా కమిటీ నాయకులు,దళిత బహుజన పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ముకుంద జువెలరీ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అంగడిపేటలో ప్రఖ్యాత ఆభరణాల సంస్థ ముకుంద జువెలరీ వారి కొత్త షోరూంను శుక్రవారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరైన రిబ్బన్ కట్ చేసి షాప్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముకుంద జువెలరీ తన నాణ్యతా ప్రమాణాలతో వినియోగదారులకు విశ్వసనీయ సేవలు అందించి వారి మన్ననలు పొందాలని, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుంటా సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, కాలే నాగేష్, ఎల్లా గౌడ్, బాల మల్లేష్, కాలే గణేష్, పులి మహేష్, కె. జి. విధ్యాధర్ గౌడ్, ముకుంద జువెలరీ యజమాన్యం ఏం.డి. నరసింహారెడ్డి, కృష్ణ, నికిత సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



సనత్ నగర్,మేజర్ న్యూస్:గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటనపై సనత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.ఎస్ఐ హరీశ్ తెలిపిన వివరాల ప్రకారం సుమారు 35 నుంచి 40 ఏళ్ళ మధ్య వయసున్న ఓ వ్యక్తి ఫతేనగర్ పైపులైను రోడ్డు వద్ద కదలలేని స్థితిలో పడి ఉన్నాడు.విషయం తెలుసుకున్న సనత్ నగర్ పోలీసులు బుధవారం ఆ వ్యక్తిని అంబులెన్సులో గాంధీ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి గురువారం ఉదయం మృతి చెందాడు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడిం చారు.మృతి చెందిన వ్యక్తిని గుర్తించిన వారు ఎవరైనా సమాచారాన్ని సనత్ నగర్ పోలీసు స్టేషనులో తెలియజేయాలన్నారు. 833101 3246, 9440867106,9490617132 ఫోన్ నెంబరులో సంప్రదించాలని కోరారు.

# విద్యార్థులు ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ క్యాంపస్ క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 10 వ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సన్నదం కోసం పరీక్షల కిట్ (జామెట్రీ బాక్స్, ప్యాడ్, పెన్నులు) ను విద్యార్థులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలకు ఆయన అభినందించారు. అదేవిధంగా విద్యార్థులు ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, సమాజం కు మరింత మంచి పేరు తీసుకురావాలని కోరారు. మీరు ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. రాబోయే పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి మార్కులు సాధించి, ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జితేందర్, క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు సుధీర్ వర్మ, చైతన్య కృష్ణంరాజు, రాము, వినయ్, గౌతమ్, సాయి సునీత్ తదితరులు పాల్గొన్నారు.

# జీకె కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

### కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కృషితో అభివృద్ధి పనులు : ఓం ప్రకాష్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని జీ కె కాలనీ చర్చి గల్లీలో రూ 16.50 లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభ మైనాయి. స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి ఆదేశాలు మేరకు బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలిసి ఈ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ప్రత్యేక శ్రద్ధ, కృషితో డివిజన్ లోని పలు కాలనీలలో అనేక అభివృద్ధి కార్యక్రమా లు కొనసాగుతున్నాయని తెలిపారు. అదే విధంగా ఆమె చొరవతో జీకే కాలనీలో ఎన్నో ఏళ్లుగా ఉన్న డ్రైనేజీ సమస్య నేటితో పరి ష్కారమైందన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. ఈ సమస్యను ఇటీవ లే తాము కార్పొరేటర్ రాజ్యలక్ష్మి దృష్టికి తీసుకుని వెళ్ళగా, ఆమె వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో



మాట్లాడారన్నారు. దీర్ఘకాలిక ఈ సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ కు, కాలనీ వాసు లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకు లు సాయిసురేష్, జగదీష్ చారీ, కాలనీ వాసు లు బీరయ్య, బ్రహ్మాచారి, బాలకృష్ణ, అంకుష్ ,డాక్టర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని నడిబొడ్డున మాదిగ అమరవీరుల స్థూపం ఏర్పాటు చేయాలి

- మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలి
- అమరుల త్యాగాల గురించి మాట్లాడే అర్హత మందకృష్ణకు లేదు
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ ఆమోదం ద్వారా మాదిగ అమరవీరుల ఆత్మలు శాంతించాయని ,మాదిగ అమరవీరుల కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకొని ఇంటికో ఉద్యోగం, ఇందిరమ్మ ఇండ్లతో పాటు 50 లక్షలు ప్రకటించి అండగా నిలవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మాదిగ అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి వంగపల్లి మీడియాతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందిన, మాదిగ అమరవీరుల కుటుంబాలను మంద కృష్ణ మాదిగ పరమర్శించకపోవదాన్ని జాతి క్షమించదని వారు అన్నారు.అమరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదం అని, అమరవీరుల కుటుంబ సభ్యులను ఆదుకున్నప్పుడే ఆ ఫలితాలకు, త్యాగాలకు గుర్తింపు ఉంటుందని అన్నారు. అనంతరం అమరుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. మా బిడ్డల కల నెరవేరింది కానీ, రాష్ట్ర ప్రభుత్వం మా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన దండోరా ఉద్యమంలో, ఉద్యమకారుల పైన పెట్టిన కేసులను తక్షణమే కొట్టి వేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వంగపల్లి డిమాండ్ చేశారు. మాదిగ అమరవీరుల స్మారక స్తూపాన్నిఏర్పాటు చేయడానికి హైదరాబాద్ నడిబొడ్డున ఎకరం స్థలం కేటాయించి, స్మారక మ్యూజియంను నెలకొల్పాలి కోరారు.మార్చ్ 1న అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించి మాదిగ అమరవీరుల సంస్మరణ సభను నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ అమరుడు పొన్నల సురేందర్ తల్లిదండ్రులు పొన్నాల యాదయ్య గంగమ్మ, మహేష్ మాదిగ తల్లీ దండ్రులు అంజయ్య, కోర్ కమిటీ సభ్యులు బంగారు శీను, పొట్ట పెంజర రమేష్, సాపకృష్ణ నందిగామ శాంతి కిరణ్, విద్యార్థి నాయకులు కొల్లూరు వెంకట్ ,వరిగడ్డి చందు, గుమ్మడి తిరుమలేష్, ఎల్ నాగరాజు, దర్మారపు శ్రీకాంత్,కనుగంటి సురేష్, బోడ మనిదర్ తదితరులు పాల్గొన్నారు

# వినాయక దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా సిరిగిరి రాజు ఎన్నిక

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ లోని వినాయక దేవాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ గా సిరిగిరి రాజు నియమితులైనారు. తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదా య శాఖ అధికారుల ఉత్తర్వుల ఆదేశాల మేరకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె మోహన్ రెడ్డి,ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకన్న తెలిపారు. శుక్రవారం వారి సమక్షంలో దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా సిరిగిరి రాజు, కమిటీ సభ్యులుగా పివీ సత్యనారాయణ, లక్ష్మీ వీరభద్రరావు, బలరాం, జన్నయ్య పెంట య్య, చంద్రశేఖర్ లు బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు జీఎన్ వీ సతీష్ కుమార్, బి కే శ్రీనివాస్, గుండా నిరంజన్, జీడి సంపత్ గౌడ్, రాందాస్ సంతోష్ ముది రాజ్, వైనాల ప్రవీణ్,




రామచందర్, బాబు, కన్నె మల్ల నాగరాజు, పరమేశ్, శారద, సత్య నారయణ, సానాది శంకర్,ఫరీద్,శంకర్, ఇస్త్రారి,యాదగిరి,కుమార్,బాలరాజు యాదవ్, కుట్టి శ్రీను, కన్నా, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సుచిత్ర నందు ముకుంద జ్యువెలర్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం





హైదరాబాద్ మేజర్ న్యూస్ : సుచిత్ర నందు మొట్టమొదటి జ్యువలరీ ఫ్యాక్టరీ ఔట్ లెట్ నూతన బ్రాంచ్ ముకుంద జ్యువెలర్స్ ని , కుత్బుల్లాపూర్ఎం. ఎల్. ఏ కె.పి. వివేకానంద గౌడ్,మరియు జీడిమెట్ల కార్పొరేటర్ సి.తారా చంద్రారెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఎం డి నరసింహ రెడ్డి మాట్లాడుతూ కే.పి.హెచ్ బి , కొత్తపేట, సోమాజిగూడ, ఖమ్మం మరియు హనుమకొండ, నందు తమ బ్రాంచిలను ప్రారంభించామని మేము ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన రావడం తో తమ ఇంకో నూతన బ్రాంచ్ ను సుచిత్ర లో ప్రారంభించడం జరిగింది అని తెలిపారు మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కస్టమర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే త్వరలోనే మరెన్నో బ్రాంచ్ లను కూడా ప్రారంభిస్తాం అని అన్నారు.

# ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ ఆధ్వర్యంలో ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను పిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ ఇంచార్జ మధుయాష్కి గౌడ్ నివాసంలో శుక్రవారం ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపన అధ్యక్షుడు శంకర్ నాయక్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ నాయక్ ,స్టేట్ కన్వీనర్ రాధాబాయి, శుక్ర నాయక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మా అమెరికా పర్యటన పుస్తకావిష్కరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ కోదండరామ్ ఆఫీసులో డాక్టర్ లక్కరాజ నిర్మల రచిం చిన మా అమెరికా పర్యటన- అనే పుస్తకాన్ని ఆవిష్క రించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం విశ్రాంతి ప్రొఫెసర్ బాగయ్య బీసతీష్ శర్మ బీ కొండపల్లి నరసింహారావు బీరేణుకాపతి బీఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.పుస్తకం రాయడం దాన్ని ప్రచురించడం చాలా కష్టతరమైన ఈ రోజుల్లో మంచి పుస్తకాన్ని తీసుకుని వచ్చి అందరికి అందుబాటులో వ్యక్తిత్వ విప్రాసపు విషయాలను నలుగురికి చేరాలని డాక్టర్లకు రాజు నిర్మల చేసిన రచన అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్సీ కోదండరాం పేర్కొన్నారు. ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ బాగయ్య మాట్లాడుతూ రచన చాలా సులభతరంగా ఉందని అందరికీ అర్థమయ్యేలా ఉందని లక్కరాజు నిర్మల తన అనుభవాన్ని జోడించి అందరికీ మోటివేషన్ ఇచ్చినట్టుగా రచన ఉందని కొనియాడారు. లక్కరాజు నిర్మల విశ్వ నియమాల మీద రీసెర్చ్ చేయడం ద్వారా విశ్వ నియమాలను ప్రపంచవ్యాప్తం చేయాలన్న కోరికతో మొట్టమొదటి పుస్తకాన్ని ఇక్కడ ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.

# చేనేత వస్త్రాలు దరిద్దాం - నేతన్నలకు పని కల్పిద్దాం

● మగువల మనసుకు నచ్చే చీరలు - నూతన ఫ్యాషన్లతో కూడిన హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు ● ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ - హ్యాండీక్రాఫ్ట్ మేళాలో అందుబాటులో ● సుందర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్ అండ్ సేల్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశంలో వ్యవసాయం తరువాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న చేనేత పరిశ్రమ రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి. మారుతున్న సమాజానికి అనుగుణంగా కొత్త కొత్త ఫ్యాషన్లు వస్తున్నా కూడా చీరకు ఆదరణ ఏనాటికి తగ్గదు అందుకు కారణం నేతన్న కళా తృష్ణ. మగువల మనసుకు నచ్చేలా, వినియోగదారులు మెచ్చేలా వివిధ రకాల డిజైన్లు, రంగులతో దేశంలోని ప్రాముఖ్యత గల ప్రాంతాలలో నేతన్నలు తమ కళా నైపుణ్యంతో తయారు చేసిన చేనేత వస్త్రాలు, సరికొత్త డిజైన్లతో కూడిన నాణ్యమైన హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ( ఎగ్జిబిషన్ కమ్ సేల్ ) లో వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. మణికొండ షిర్డి సాయినగర్ కాలనీలోని సుందర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ వినియోగదారులు సందడి చేస్తున్నారు. కాలనీల వాసులు ఎగ్జిబిషన్‌ను సందర్శించి తమకు ఇష్టమైన చేనేత వస్త్రాలతో పాటు హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను కొనుగోలు చేస్తు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు మరెన్నో అందమైన బొమ్మలు, వస్తువులు ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉన్నాయని ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు.

# వైదేహినగర్‌లో పేలిన గ్యాస్ సిలిండర్

● ఇంట్లో చెలరేగిన మంటలు ● మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది ● ఘటనా స్థలాన్ని పరిశీలించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ● బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను కోరిన కార్పొరేటర్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయం పక్కన ఉన్న సాయి శంకర్ నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఇంట్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సకాలంలో వచ్చిన సిబ్బంది మంటలను అదుపు చేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా మంటలు చెలరేగి పక్కనే ఉన్న గ్యాస్ సిలిండర్‌కు అంటుకోవడంతో సిలిండర్ పేలి మంటలు ఎగిసి పడ్డాయన్నారు. ప్రమాద ఘటనపై పూర్తి విచారణ జరిపి బాధిత కుటుంబానికి ప్రభుత్వం పరంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. సమాచారం అందగానే వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బందికి కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఆందోళన వద్దు!.. అక్కంపల్లి ఘటనపై జలమండలి వివరణ

## జలమండలి ఎండి అశోక్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నల్గొండ జిల్లాలోని పీఏ పల్లి మండలం పరిధిలోని అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ లో చనిపోయిన కోళ్లను వేసినట్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది. దీనిపై జలమండలి స్పందించింది. ఈ ఉదయం రిజర్వాయర్ లో చనిపోయిన కోళ్లను స్థానికులు గుర్తించి వివిధ ప్రభుత్వ విభాగాలకు సమాచారం అందించడంతో జిల్లా యంత్రాంగంతో పాటు పోలీసు, రెవెన్యూ, జలమండలి అధికారులు అప్రమత్తమై స్థలాన్ని పరిశీలించారు. జలమండలి క్వాలిటీ అస్యూరెన్స్ అండ్ టెస్టింగ్ వింగ్ (క్యూఏటీ) అధికారులతో పాటు ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం), థర్డ్ పార్టీ లూసిడ్ సంస్థ కోదండపూర్ నీటి శుద్ధి కేంద్రాలను సందర్శించి నీటి నమూనాలను సేకరించారు. ప్రాథమికంగా ఎలాంటి అవశేషాలు గుర్తించలేదని తెలిపారు. ఈ ఘటనపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఐఎస్ ప్రమాణాలతో మూడంచెల క్లోరిన్ ప్రక్రియ ద్వారా నీటి సరఫరా జరుగుతుందని వివరించారు. వచ్చే వారం రోజుల పాటు.. ప్రతి గంటకూ నీటి ప్రమాణాలను పరీక్షిస్తామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి వెల్లడించారు. నీటి సరఫరాలో జలమండలి ఇప్పటికే మూడంచెల క్లోరినేషన్ ప్రక్రియ పద్ధతిని అవలంబిస్తుందని ఆయన తెలిపారు. మొదటి దశలో నీటి శుద్ధి కేంద్రాల (డబ్ల్యూటీపీ) వద్ద, రెండో దశలో మెయిన్



బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల (ఎంబీఆర్) వద్ద, చివరగా సర్వీస్ రిజర్వాయర్ల వద్ద బూస్టర్ క్లోరినేషన్ ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. దీంతో పాటు ప్రజలకు సరఫరా అవుతున్న నీటిలో కచ్చితంగా 0.5 పీపీఎం క్లోరిన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు. నగర ప్రజలకు శుద్ధమైన నీరు అందించేందుకు ఇండియన్ స్టాండర్డ్ (ఐఎస్ - 10500-2012) ప్రమాణాల్ని పాటిస్తూ.. శాస్త్రీయంగా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలనూ తీసుకుంటామని చెప్పారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు.

# ఉచితంగా 4వ బ్యాచ్ ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు దరఖాస్తులకు ఆహ్వానం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ, రాష్ట్ర ప్రభుత్వం మరియు సిగ్మా అకాడమీ అఫ్ ఫోటోగ్రఫీ సంయక్త ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచితంగా 4 వ బ్యాచ్ ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు నిర్వహిస్తున్నామని అకాడమీ చైర్మన్ ఎం.సి.శేఖర్ వెల్లడించారు. యువత ఫోటోగ్రఫీ నేర్చుకొని, ఉపాధికోసం వృాఎత్తిగా స్వీకరించడానికి ఉత్సాహంగా ఉన్నట్లయితే, వారు ఈ సమగ్ర ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సును పూర్తి చేసిన తర్వాత ఉపాధి పొందవచ్చునని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించే ఈ ఆరు నెలల ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు లో ప్రవేశానికి ఫోటోగ్రఫీ అభిరుచి గలవారు లేదా వృాఎత్తిగా స్వీకరించేవారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈ సమగ్ర ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సును పూర్తి చేసిన తర్వాత ఉపాధి పొందవచ్చునని తెలిపారు. ఈ ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్స్ ఫోటోగ్రఫీ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో పట్టణ మరియు గ్రామీణ యువతకు సహాయం చేయడమే కాకుండా ఫోటోగ్రాఫర్గా ఎదిగి, వృాఎత్తిగా స్వీకరించేవారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గత మూడు బ్యాచ్ లలో దాదావు 800 మంది కి పైగా యువత విజయవంతంగా ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు అభ్యసిస్తున్నారని అన్నారు. ప్రాథమిక ఫోటోగ్రఫీ తోపాటు వెడ్డింగ్, ఇండస్ట్రియల్, ఫాషన్, పిక్టోరియల్ షూటింగ్ నైపుణ్యాలను, అధునాతన సాంకేతికతలు, కంపొజిషన్, లైటింగ్, ఫ్రేమ్మింగ్ లలో కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడుతుందని, ఈ 4 వ బ్యాచ్ ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు 15 మార్చ్, 2025 వ తేదీ నుండి శిక్షణ తరగతులు ప్రారంభమౌతాయని, ఆసక్తి కల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నంబర్లలో ( 8008021075 - 7095692175 ) ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల లోపు సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని,ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకునే వారు ఇక్కడ ఇచ్చిన లింక్ ద్వారా చేసుకోవచ్చునున్ . ://./-/ ఆఖరు తేదీ 25 ఫిబ్రవరి, 2025 అని ఎం.సి.శేఖర్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

# ప్రజా ప్రతినిధుల అండతో పోలీసుల నిర్లక్ష్య ధోరణిపై ముచ్చపోతుల వెంకన్న కుటుంబం ఆవేదన




సోమాజిగూడ/మేజర్ న్యూస్: నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన రైతు ముచ్చపోతుల వెంకన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా లేనందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం నిర్వహించి తనపై జరుగుతున్న దాడుల గురించి వివరించారు.

**రైతు ఆరోపణలు.....** వెంకన్న పేర్కొన్న వివరాల ప్రకారం, తాటికల్ గ్రామంలో తనకు సంబంధించిన 34 గుంటల భూమి పిడీస్ బియ్యం అక్రమ రవాణాలో పాలుపంచుకున్న నోముల రామలింగయ్యకు పట్టా చేయనందుకు తన భార్య ముచ్చపోతుల సరిత ఇంటిపై దాడి జరిగినట్లు తెలిపారు. ఈ దాడికి బాధ్యత వహించాల్సిన వ్యక్తులు స్థానిక ఎం.ఎల్.ఏ వేముల వీరేశం అనుచరులు అని ఆరోపించారు.

దాడికి సంబంధించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, స్థానిక పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పట్టించుకోలేదని, అయితే తప్పుడు ఫిర్యాదుతో తనను జైలుకు పంపించారని వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తన భూమి వద్ద ఎం.ఎల్.ఏ అనుచరుడు అయిన గాదగొని కొండయ్య మూడు సార్లు స్టార్టర్లు, ఫీజులు, వైర్లు దొంగిలించినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

తన భార్యతో కలిసి పోలీస్ అధికారులను పలు మార్లు కలిసి న్యాయం కోరినా, తమపై జరిగే దాడులు ఆగడం లేదని వెంకన్న తెలిపారు. ఇప్పటికైనా న్యాయం జరగకపోతే, తన కుటుంబంతో కలిసి హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 20 వ తేదీన ధర్నా నిర్వహిస్తానని హెచ్చరించారు.

**పోలీసుల స్పందన...** ఈ ఘటనపై స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, తమపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని స్పష్టం చేశారు. ఇరు వర్గాలపై ఇప్పటికే మూడు, మూడు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ వివాదం పూర్తిగా కుటుంబ పరమైన వ్యవహారం అని పేర్కొన్నారు. చట్టబద్ధంగా తాము విధులు నిర్వహిస్తున్నామని అయన మీడియాకు వివరణ ఇచ్చారు.


# ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సురారం వైష్ణవి నగర్ లో శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలు నేటి నుండి 16వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ వేడుకల్లో భాగంగా 14వ తేదీన ఉదయం 8 గంటలకు గోపూజ, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాశన, ఋత్వికరణ, దీక్షాధారణ, మాతృాఏకాస్థాపన, అఖండస్థాపన అంకురార్పణ, మూలమంత్ర జపము, యాగశాలా సంస్కారము, ప్రవేశం నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు యోగిని, వాస్తు, క్షేత్రపాల, నవగ్రహ, సర్వతోభద్ర మంటపారాధనలు, ప్రధాన కలశస్థాపన, వాస్తు పర్యగ్ని కరణ, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు అగ్నిప్రతిష్ఠాపన, గణపతి హోమం, దీక్షా హోమాలు, మూల మంత్ర హోమాలు, సాయంత్రం 6.30 గంటలకు యంత్రములకు, విగ్రహాలకు పంచగవ్య పంచామృాఎత జలాధివాసములు, సాయంత్రం 8 గంటలకు హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ చేశారు. 15వ తేదీన ఉదయం 8 గంటలకు మంటపపూజలు, విగ్రహములకు, యంత్రములకు మహాస్నపనం, అమ్మవారికి చండీహోమం, మూలమంత్ర హోమాదులు తీర్థప్రసాద వితరణ జరుగుతుంది. సాయంత్రం 5 గంటలకు విగ్రహములకు, యంత్రములకు, ధాన్యాధివాసము, పుష్పాధివాసము, శయ్యాధివాసము, ఫలాధివాసములు, రాజోపచారముల హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 16వ తేదీన ఉదయం 8 గంటలకు మంటపపూజలు, అధివాస హోమాధులు, ఉదయం 9 గంటలకు గర్తన్యాసము, బీజన్యాసము, ధాతున్యాసము, రత్నన్యాసము. ఉదయం 10 గంటలకు యంత్రస్థాపన, విగ్రహస్థాపన, కళాన్యాసము, నేత్రోన్మీలనము, మహాబలినివేదన, జయాది హోమం, మహా పూర్ణాహుతి. మధ్యాహ్నం 12 గంటలకు ఆశీర్వచనము, తీర్థ ప్రసాదం, అన్నప్రసాద కార్యక్రమములు జరుగును. భక్తాదులందరు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృా ఎపాకటాక్షములు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# టి.ఎస్.ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేసిన మల్‌రెడ్డి రాంరెడ్డి, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లే లక్ష్యంతో రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిసిసి మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్‌లు రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. జనవరి 28వ తేదీన జరిగిన టిజిఎస్ ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ 11వ రాష్ట్ర మహాసభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మల్‌రెడ్డి రాంరెడ్డి ఉద్యోగుల సమస్యలను త్వరలోనే మంత్రి దృష్టికితీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు శుక్రవారం మంత్రిని కలిసి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగ విరమణ చేసిన చాలా మంది పేద వారు పెన్షన్ లేని కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకోసం వారికా ఆసరా పెన్షన్ , తెల్ల రేషన్ కార్డులు, ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ సంబందిత అధికారులతో చర్చించి తక్షణమే సమస్యలను పరిష్కరించేందుకు తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల సౌకర్యార్థం కార్యాలయం ఏర్పాటుకు జిహెచ్‌ఎమ్‌సిలో వేయి గజాల స్థలం కెటాయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రబాకర్‌ల దృష్టికి తీసుకువెళ్లి భవన నిర్మాణం చేపట్టడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌సి డైరెక్టర్ పన్యాల జైపాల్‌రెడ్డి, రాష్ట్ర రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారులు బి.వి.కోటయ్య, ప్రధాన కార్యదర్శి యస్. బుచ్చిరెడ్డి, కార్యదర్శులు బి. రామచంద్ర, బియస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సిసిఐ నూతన అధ్యక్షుడిగా మామిడి భీమ్ రెడ్డి




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్, మాసబ్ ట్యాంక్ లో రెడ్ క్రాస్ భవన్ హాలులో జరిగిన వినియోగదారుల సమైక్య రాష్ట్ర సదస్సు లో జాతీయ సి. సి. ఐ చీఫ్ పాటర్న్ డాక్టర్ అనంతశర్మ సీసీఐ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం ను ప్రాతిపదికగా తీసుకొని, తెలంగాణ రాష్ట్ర సీసీఐ నూతన అధ్యక్షులుగా మామిడి భీమ్ రెడ్డి ఎంపికైనట్టు శుక్రవారం అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేశారు. మామిడి భీమ్ రెడ్డి రంగా రెడ్డి జిల్లా కొత్తూరు మండలం, పింజర్ల గ్రామం కు చెందినవారు. వీరు గతంలో రెడ్ క్రాస్ ద్వారా చేసిన కార్యక్రమాలలో 2019-20 సంవత్సరానికి గాను రాష్ట్రపతి చేతుల మీదుగా గోల్డ్ మెడలను అందుకున్నారు. గవర్నర్ చేతుల మీదుగా 16 గోల్డ్ మెడల్స్, 18 సేవా అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి, పేదలకు ఉచితంగా మందులు పంపిణీ, ఆపదలో రక్తం అవసరం అయిన సందర్భాలలో ఎంతో మందికి ఆపదలో చేయూతనందించారు. దీంతోపాటు ప్రధానమంత్రి టీవీ ముక్త్ భారత్ అభియాన్ పథకంలో పేదలకు ఆరు నెలల పాటు ఉచితంగా న్యూట్రిషనల్ ఫుడ్ బాస్కెట్ కిట్లను అందించడంలో సహకారం అందించారు. మాసబ్ ట్యాంక్ లో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ మెడికల్ షాపు ను త్వరలో ప్రారంభించి పేదల కు తక్కువ ధరలో మందులు అందించనున్నారు. రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో బ్లడ్ సెంటర్ ను ఏర్పాటు చేసి తల సేమియా పేషెంట్లకు, గర్భిణీ స్త్రీలకు, అకస్మాత్తుగా జరిగిన ప్రమాదాలతో గాయపడిన వారికి రక్తం అందించనున్నారు. ఇప్పటివరకు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పనిచేసిన భీమ్ రెడ్డి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, ఇప్పటినుంచి వినియోగదారుల సంక్షేమం కోసం వారి యొక్క హక్కులను సంరక్షించడం కొరకు రాష్ట్రం మొత్తం మీద 33 జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేసి వందరోజుల కార్యాచరణను నిర్దేశించుకుని రాష్ట్రమంతా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. నా మీద నమ్మకం, భరోసాతో రాష్ట్ర బాధ్యతలు అప్పగించి తెలంగాణ రాష్ట్ర సిసిఐ అధ్యక్షుడిగా నియమించిన జాతీయ చిఫ్ పాటర్న్ డాక్టర్ అనంత శర్మ కి ప్రత్యేకంగా కృాఎతజ్ఞతలు తెలిపారు. వీరితో పాటుగా నేషనల్ సిసిఐ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్యాకి, ఉప అధ్యక్షులు అరుణ్ కుమార్ కి, సెల్వ రాజు కి, చదలవాడ హరిబాబు కి, నేషనల్ సెక్రటరీ శంకర్ లాల్ చౌరాసి కి, శివపార్వతి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సోషల్ వర్కర్ వుట్టా రామకృాఎష్ణ భీంరెడ్డి కి అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీ వేణు గోపాలస్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త ఠాగూర్ రాజేందర్ సింగ్, ఠాకూర్ విజయేందర్ సింగ్, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు నార్ల కంటి శ్యాం కుర్మా, కుంట వేణు ముదిరాజ్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, మొహమ్మద్ రషీద్, కోటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న జాతర మహోత్సవాలకు ఈటలకు ఆహ్వానం



దుండిగల్ మేజర్ న్యూస్ : బౌరంపేట్ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మల్లన్న జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం బౌరంపేట్ గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లన్న జాతర మహోత్సవాలతో పాటు బిజెపి పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ, ప్రజా మన్ననలు చూరగొంటున్న బీజేపీ కార్యకర్త దుండిగల్ అనిల్ వివాహానికి రావాల్సిందిగా వారు ఆహ్వానించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృాఎష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఎలసాని యాదగిరి యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బీ. బుచ్చిరెడ్డి, బీజేపీ నాయకులు గోనె మల్లారెడ్డి, డి. ప్రభాకర్ రెడ్డి, జంగం శివకుమార్, అందె అశోక్, గౌటికే శివ కుమార్, వంశీ కృా ఎష్ణ, సిహెచ్ నరేష్, కొమ్ము కృాఎష్ణ బాలగారి మల్లేష్, బాలకృాఎష్ణ, దుండిగల్ బీజేపీ నాయకులు ఆకుల విజయ్, అనిల్ ముదిరాజ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా సమితి 2025 నూతన డైరీ, క్యాలెండర్ ను శుక్రవారం వనస్థలిపురి సి.ఐ శ్రీనివాస్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సీ. ఆర్. పి. ఎస్. రంగారెడ్డి జిల్లా అద్యక్షులు గంగం శివశంకర్, సామాజిక కార్యకర్త, మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్, ఇంటర్మీడియట్ బోర్డు రిటైర్డ్ అధికారి ఎం. సారంగపాణి, పగోటి తేజేశ్వర్‌రావు, మైనార్టీ నాయకులు రషీద్, దన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కమిటీ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : కొలన్ శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : సంక్షేమ సంఘం కమిటీ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, స్థానికంగా నెలకొన్న సమస్యలు తన దృావిష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటానని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీలోని పార్క్ స్థలంలో జరిగిన సమావేశంలో నూతనగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులందరూ కలిసి కొలన్ శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగుల మధుసూదన్ రెడ్డి, శ్రీహర్ష ఆమంచి, ఎన్టీఆర్ నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడు రెడ్డిపల్లి సుధాకర్ కమిటీ సభ్యులు బూసాల ఉదయ్ కుమార్, బైవునేని మోహన్, కాలప్ప, లక్ష్మి, దేవరాజు, కాలిమా, కోటేష్ యాదవ్, భాను ప్రసాద్, చారి తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మరి బస్తీ అభివృద్ధి కోసం రూ.45లక్షలు : డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట డివిజనులోని కుమ్మరి బస్తీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.45లక్షలను మంజూరు చేసిందని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.కుమ్మరి బస్తీలో ఆమె శుక్రవారం పర్యటించారు.పర్యటనలో బాగంగా సీసీ రోడ్డు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ కుమ్మరి బస్తీతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు.ప్రతి ఏడాది బోనాల పండుగకు ఇక్కడి కుటుంబాల నుంచే అందమైన బోనం తయారు చేయించుకుని అమ్మవారికి సమర్పిస్తానని తెలిపారు.బస్తీలో జరుగుతున్న అభివృావిద్ధి పనులను స్వయంగా పర్యవేక్షిస్తానని తెలిపారు.సనత్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా కూడా చాలా పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.ఇతర అభివృావిద్ధి పనుల జాబితాను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు అందించామన్నారు.ప్రజలకు మెరుగైన వసతులను కల్పించేందుకు తామెల్లప్పుడూ ముందుంటామన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఏఈ జమీల్,వర్క్ ఇన్స్ పెక్టర్ వెంకటేశ్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి

- హైడ్రాతో రియల్ రంగానికి నష్టం జరుగదన్న భరోసా ఇవ్వాలి
- రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించాలి
- చెరువులు, కుంటల కబ్జాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- కబ్జాకు గురైన వాటిని మరో రకంగా రికవరీ చేసే విధానం తీసుకురావాలి
- ప్రజల్లో హైడ్రా భయాన్ని తొలగించాలి
- తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ జె.ఎ.సి రాష్ట్ర అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్

వనస్థలిపురం,మేజర్న్యూస్:పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పడి పోవం మూలంగా గత రెండు సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఆ రంగాన్ని నమ్ముకొని ఉన్న మరి కొంత మంది ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రానికి, కేంద్రానికి ఆదాయ వనరులు సమకూర్చే వ్యవస్థ అయిన రియల్ ఎస్టేట్ వ్యాపారం నేడు తెలంగాణ రాష్ట్రంలో కుదేలై పోవడం బాదాకరంగా ఉందని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ జె.ఎ.సి రాష్ట్ర అధ్యక్షుడు బొంగ వెంకటేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది పెట్టుబడిదారులు, బిల్డర్లు, ఏజెంట్లు వ్యాపరులు కుటుంబాలు గడవక, తెచ్చిన అప్పులు కట్టలేక తీవ్ర ఇబ్బందులతో సతమతమవుతున్నారని వాపోయారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వ్యాపారాలు సక్రమంగా జరిగాయని, ధైర్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపరం జరుగుతుండేదనే చర్చ బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపరులలో జరుగుతుందని ఈ విషయం పై ప్రభుత్వం ఆలోచించి రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి తగిన కృషి చేయాలని వనస్థలిపురంలో జరిగిన సమావేశంలో బొంగు వెంకటేష్ గౌడ్ కోరారు. భూములు, ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఛార్జీలు అధికం కావడం, డాక్యుమెంట్ ఛార్జీలు అన్ని కలుపుకొని రేట్లు ఎక్కువ కావడం కూడా వ్యాపారం తగ్గడానికి కారణాలయ్యాయన్నారు. నేడు రాష్ట్రంలో చదువుకున్న మేధావులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ వ్యాపారులు, అన్ని రంగాలలో స్థిర పడిన వారు కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి వచ్చి చొరబడ్డారని ఆయన వాపోయారు. రియల్ ఎస్టేట్ రంగాన్ని నమ్ముకున్న వారిని ప్రభుత్వం గుర్తించాలని, వారి బాధలు, కష్టాలు గుర్తించి కష్టాలను కడతేర్చాలని



విజ్ఞప్తి చేశారు. ఒక ప్లాటు కొనాలన్నా, అమ్మాలన్నా మధ్యవర్తిగా ఉండేటటువంటి ఏజెంట్లు ఆర్థిక ఇబ్బందుల నడుమ కుటుంబాలు గడవక అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ రంగం పూర్తిగా పడి పోవడం మూలంగా అప్పుల పాలై ఆత్మ హత్యలకు పాల్పడుతున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకొని రియల్ ఎస్టేట్ రంగ పురోభివృద్ధికి ప్రభుత్వం తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి కృషి చేసి ఆత్మ హత్యల నివారణకు ప్రభుత్వ పూనుకోవాలన్నారు. హైడ్రా మూలంగా ప్లాట్లు, భూములు కొనేవారు, అమ్మే వారు ప్రతీది నేడు ఆర్ వన్ జోన్, చెరువులు, కుంటలు ఉన్నాయా, ఆ ప్లాట్ కబ్జాలో ఉందా, డబుల్ రిజిస్ట్రేషన్ ఉందా ఇలా పలు రకాలుగా కొనుగోలు దారులు అడుగుతున్న పరిస్థితి ఉందని, ఇలా చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురి కాకుండా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం ద్వారా, కబ్జాకు గురైన వాటిని మరో విధంగా రికవరీ చేసే విధానాన్ని తీసుకురావాలి కానీ, హైడ్రా పేరుతో భయ భ్రాంతులకు గురి చేయడం తగదన్నారు.

# స్వశక్తి-స్వయం ఉపాధితో ముందుకు సాగాలి : ధనరాజ్ యాదవ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నేటి యువత స్వశక్తి, స్వయం ఉపాధితో ముందుకు సాగాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ ఓల్డ్ విలేజ్ లో తాతాజీ, సాయి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వారహి టైలర్స్ షాప్ ను మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 8వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల మధుసూదన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీ వారహి టైలర్స్ యజమానులు ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు.



# 'సీతాయణం' ప్రదర్శన





ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : 'శ్రీమాత కల్చరల్ ట్రస్ట్' సమారంభ వేడుక ఘనంగా జరిగింది.పటేల్ రమేశ్రెడ్డి తెలంగాణ (అధ్యక్షులు, పర్యాటక అభివృద్ధిసంస్థ), రిటైర్డ్ ఐఏఎస్ ,వీవీ లక్ష్మీనారాయణ,డా.ఎల్.వి.గంగాధరశాస్త్రి (భగవద్గీత ఫౌండేషన్)సాహితీవేత్త బ్నిం అతిథులుగా హాజరయ్యారు. 'సీతాయణం' ఓ సనాతన ప్రేమకథను ఈ సందర్భంగా ప్రదర్శించారు .సంగీతం-వి.ఫణి నారాయణ ( సంగీతం), క్రాంతి నారాయణ (దర్శకత్వం), ఏ.మురళీకృష్ణ(వ్యాఖ్యానం),ప్రవీణ్-మేకప్, ,సురభికిశోర్-లైటింగ్ సాంకేతిక సహకారం అందించారు.భారతీయ విద్యాభవన్లో ఈ వేడుక జరిగింది..

# 16న బాలానందం వేడుకలు

ముషీరాబాద్,మేజర్న్యూస్ :వేయిపున్నముల బాలానందం శీర్షికన ఈనెల 16న 85వసంతాలస బాలానందం వేడుక రవీంద్రభారతిలో ఆదివారం సా.6గం.లకు నిర్వహించనున్నారు. ఆంధ్ర బాలానంద సంఘంచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. జేవీకామేశ్వరి(అధ్యక్షులు), కలగ కృష్ణమోహన్,డా.స్వర్ణబాల ఈ వేడుకను సమన్వయం చేస్తున్నారు.

# నిరుపేదలకు సంజీవని సీఎం రిలీఫ్ ఫండ్

## ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ సంజీవని లాంటిదని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన ఎల్ నాగలక్ష్మి, మాస్టర్ ఎండి ఫజల్ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. కాగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానందని ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సదరు కుటుంబానికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద దరఖాస్తు చేయించి రూ.2.50 లక్షల విలువగల ఎల్. ఓ .సి. చెక్కులను మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, కె. జగన్ లతో కలిసి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయంతో ఎందరో నిరుపేద ప్రాణాలు నిలబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వేణు యాదవ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌ను గ్రేటర్‌లోనే నెంబర్ 1గా తీర్చిదిద్దుతాం

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం-మధుయాష్కి గౌడ్

## ప్రజా అవసరాలను గుర్తించి కాలనీల లో మౌలిక సదుపాయాలు-కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసి గ్రేటర్ లోనే నెంబర్ 1 గా తీర్చిదిద్దుతామని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ అన్నారు . జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ , లింగోజిగూడ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి తో కలిసి జనప్రియ కాలనీలో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో ఓపెన్ జిమ్ ను వారు ప్రారంభించిన అనంతరం జిమ్ పరికరాలపై సాధన చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ జనప్రియ కాలనీలో అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కాలనీ నుంచి మెయిన్ రోడ్ కు కనెక్టివిటీ సమస్యను కూడా తీరుస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు అందించడంలో విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. అందరికీ పింఛన్లు రేషన్ కార్డులు అందుతాయని అన్నారు. ఇప్పటికే మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అని అమలు చేస్తాం అని తెలిపారు.కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ప్రజా అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మిగిలిన చోట సీసీ రోడ్లు, ఫుట్ పాత్ నిర్మాణాలకు కూడా నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. అనంతరం జానకి ఎంక్లేవ్ కాలనీని కూడా సందర్శించారు. కాలనీ సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పార్కు పునరుద్ధరణ పనులు చేపిస్తామని తెలిపారు. మద్యం దుకాణాల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడుతూ కాలనీకి వచ్చేందుకు ఇబ్బందులు అవుతున్నాయని కాలనీ వాసులు తెలపగా ,వెంటనే ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తో మధుయాష్కి మాట్లాడి సమస్య తీర్చాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యాపారాల చేసుకోవాలని చిరు వ్యాపారులకు సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై అధికారులకు వినతి పత్రాన్ని అందించిన కాంగ్రెస్ నాయకుడు జలంధర్ రెడ్డి

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ వాటర్ వర్క్స్ జి.ఎం. వినోద్ కుమార్‌ను కలిసి సమస్యలపై మెమోరాండం అందించిన కాంగ్రెస్ నాయకుడు జలంధర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మెట్టుగూడ డివిజన్‌లోని మైలారగడ్డ ప్రాంతంలోని ఎస్‌విఎస్ గల్లీకి సంబంధించిన ఇంటి నెం.11-1-241 మరియు పరిసర ప్రాంతంలో నల్లనీరు కలుషితమై ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడడం జరిగిందని ఈ సమస్య చాలా రోజుల నుండి కొనసాగుతుందని మరియు సీతాఫలమండి డివిజన్‌లోని అన్నానగర్ ప్రాంతంలోని పద్మ కిరాణా షాప్ ఎదురుగా ఇ.నెం.11-2-426/17/ఎ పవర్ బోర్‌వెల్ రిపేర్ గురించి తీసుకొని వెళ్లి ఇప్పటి వరకు తీసుకొని రాలేదని బస్తీ ప్రజలకు ఇబ్బందిగా మారింది మరియు స్ట్రీట్ నెంబర్ 1 లో వాటర్ పైప్ లైన్ ఎక్స్‌టెన్షన్ అవసరం ఉందని మరియు భవాని నగర్‌లోని డ్రైనేజీ లైన్ 30 ఫీట్ పొడవు పెండింగ్‌లో ఉందని ఈ డ్రైనేజీ లైన్ రోడ్డు వేయడానికి సిద్ధంగా ఉందని ఈ డ్రైనేజీ లైన్ రోడ్డు వేయడానికి సిద్దంగా ఉంది. ఇప్పుడు వచ్చేది ఎండాకాలం కావున ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, దూద్ బావిలోని కమ్యూనిటీ హాల్ దగ్గర పవర్ బోర్‌వెల్ పనిచేయడం లేదు. వాటిని వెంటనే మరమ్మత్తులు చేయాలి. బ్యాంక్ ఆఫ



బరోడా గల్లీ ప్రాంతంలో కొద్ది ఏరియా లో పొల్యూషన్ వాటర్ రావడం జరుగుతుంది. వెంటనే చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకుడు జలంధర్ రెడ్డి, సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు మరియు పాపలాల్, శంకర్‌రావు, రామాంజనేయులు, చంద్రమోహన్ యాదవ్ పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ యూనివర్సిటీకి తరలిన మహిళలు




హయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట, షిర్డీ సాయినగర్ కాలనీలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న మహిళలు శుక్రవారం ఉదయం హైదరాబాద్ రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ తరలివెళ్లారు. 15 రోజులుగా కాలనీలోని మహిళలకు రాజేంద్రనగర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసర్చ్ (ఐఐఎంఆర్) వారి ఆధ్వర్యంలో సొసైటీ ఫర్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ మరియు ఎడ్యుకేషన్ డెవలప్మెంట్లో భాగంగా చిరుధాన్యాలపై ట్రైనింగ్ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారికి రాజేంద్ర నగర్ యూనివర్సిటీలో సర్టిఫికెట్లు అందజేస్తున్న నేపథ్యంలో వారిని ప్రత్యేక బస్సులో రాజేంద్రనగర్కు తరలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ లీడర్, కాలనీ మాజీ అధ్యక్షుడు కేకేఎల్ గౌడ్, కాలనీ వాసులు వెంకన్న, దేవేందర్ మహిళలు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,మేజర్ న్యూస్..గౌడ కులస్తుల అభివృాఎద్ధికి అన్ని విధాలుగా కృాఎషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కోన్నారు. శుక్రవారం ఎఎస్ రావునగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ద్వారా మంజురైన కాటమయ్య కిట్స్ ను లబ్ధిదారులకు ఆయన మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సంఘం కులస్తులకు ఎమైనా సమస్యలు ఉంటే తన దృాఎష్టికి తీసుకవస్తే వెంటనే పరిష్కరించేందుకు తగిన కృాఎషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్,జంపాల్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



## బండారి లక్ష్మారెడ్డి కుటుంబస భ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



కాప్రా,మేజర్ న్యూస్..ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకట్ రెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల ఆనార్యోగంతో మరణించటంతో శుక్రవారం సైనిక్ పురి లోని వారి నివాసంలో ఎమ్మెల్సీ కవిత,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ లు వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండారి నీలంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి,కార్పోరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్,పన్నాల దేవేందర్ రెడ్డి,నాయకులు కాసం మహిపాల్ రెడ్డి,నేమూరి మహేష్ గౌడ్,సాయిజైన్ శేఖర్,బేతాళ బాలరాజు,పెద్దాపురం కుమారస్వామి తదితరులు పాల్గోన్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఈటల రాజేందర్



నాచారం, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఈటెల రాజేందర్. నాచారం నుండి కుంభమేళాకి వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదంలో మరణించిన వారి కుంటుంబాలను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పరామర్శించారు. మరణించిన వారి కుటుంబాలకి మనో ధైర్యం తెలుపుతూ వారికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఏనుగుల సుదర్శన్‌రెడ్డి, వై.సత్యనారాయణ, మర్రి మోహన్‌రెడ్డి, రవీనాయక్, మల్లెల నర్సింగరావు, రాగిరి మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అనితా పద్మారెడ్డి, ప్రకాష్ , బీజేపీ పార్టీ నాచారం డివిజన్ అధ్యక్షులు నవీన్‌కుమార్, నాయకులు అభిషేక్‌గౌడ్, అంజి, రాఘవేందర్‌రెడ్డి, రవీకాంత్, ఉదయ్, అమర్, వరలక్ష్మి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన మధురానగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: శనివారం రోజున మధురానగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి ఆధ్వర్యంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మధురానగర్ కాలనీ సమస్యల గురించి మరియు కాలనీ మొత్తానికి సీసీ కెమెరాలు అమర్చడానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బ్రహ్మాచారి, కమిటి సభ్యులు శ్రీధర్, ఈశ్వరయ్య, రాజు సాగర్, ఎల్లయ్య, భాను ప్రసాద్, ప్రవీణ్ రెడ్డి, మహేష్ కుమార్‌లు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన గచ్చిబౌలి విద్యుత్ అధికారి ఏడీఈ సతీష్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కోసం దరఖాస్తు చేసుకున్న వినియోగదారుడి నుంచి రూ. 50 వేల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)కి అడ్డంగా దొరికిపోయాడు ఓ అవినీతి అధికారి. శుక్రవారం సెంట్రల్ యూనివర్సిటి బస్ డిపో సమీపంలోని గచ్చిబౌలి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు చేసి లంచం తీసుకుంటుకున్న అధికారిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గోపన్పల్లి సాయి నగర్ హౌసింగ్ కాలనీలో అపార్ట్మెంట్ల నిమిత్తం ట్రాన్స్ఫార్మర్స్ కావాలని ఓ వినియోగదారుడు విద్యుత్ శాఖకు దరఖాస్తు చేసుకున్నాడు. అనంతరం వర్క్ కంప్లీషన్ ఆర్డర్ కాపీతో జనవరి 28న గచ్చిబౌలి ఏడీఈ కొట్టే సతీష్ చాంబర్కు చేరుకుంది. సదరు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలంటే మొత్తం రూ. లక్ష లంచం ఇవ్వాలంటూ సతీష్ సదరు వినియోగదారుడి నుంచి లంచం డిమాండ్ చేశారు. దీంతో ఫిబ్రవరి 6వ తేదీన రెండు ట్రాన్స్ఫార్మర్లకు కలిపి రూ. 75000 ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 7వ తేదీన అడ్వాన్స్ రూపంలో రూ. 25000 ఏడీఈ సతీష్కు చెల్లించాడు. మిగతా రూ. 50 వేలు చెల్లించేందుకు శుక్రవారం మధ్యాహ్నం గచ్చిబౌలి సెంట్రల్ యూనివర్సిటీ బస్ డిపో సమీపంలోని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయానికి చేరుకున్నాడు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో అధికారుల బృందం కార్యాలయం వద్ద మాటు వేసింది. ఏడిఈ సతీష్ కుమార్ కాంట్రాక్టర్ నుంచి రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా అక్కడే ఉన్న ఏసీబీ అధికారులు దాడిచేసి రెడ్ హ్యాండెడ్గా సతీష్ను అదుపులోకి తీసుకున్నారు.

# అధికారులతో కలిసి కైదమ్మకుంట చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణలో భాగంగా కంపెనీ వారి ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు వునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, వునరుద్ధరణ పనులను శుక్రవారం ఇరిగేషన్,రెవెన్యూ అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువులో మురుగు నీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యుజిడి పైప్ లైన్ చేపట్టడం జరిగింది. ఈ పైప్ లైన్ సరిగ్గా పనులు చేపట్టక నిరుపయోగంగా దేనికి పనికి రాకుండాపోవడంతో ఔట్ లెట్ లో నీరు సక్రమంగా పోవడం లేదని ఇరిగేషన్ అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాలనీ వాసులు ఈ సమస్య ను గాంధీ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డీఈ నళిని, ఏఈ పావని, రెవిన్యూ అధికారులు సర్వేయర్ జగదీశ్వర్ మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, దాత్రినాథ్ గౌడ్, పవన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మల్లేష్ గౌడ్,ప్రకాష్ గౌడ్, సురేష్ ,సాదిక్, ఐటీ సంస్థ ప్రతినిధులు చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి కాల్పుల ఘటనలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన... పోలీసు సిబ్బందిని ప్రశంచిన సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలిలో ఇటీవల జరిగిన కాల్పుల సంఘటనలో మాదాపూర్ సీసీఎస్ లో పనిచేస్తున్నహెడ్ కానిస్టేబుల్ . వెంకట్ రెడ్డి (2003 బ్యాచ్), . ప్రదీప్ రెడ్డి (2000 బ్యాచ్), పి . వీరస్వామి (2000 బ్యాచ్)ల ధైర్య సాహసాలను నేడు ప్రశంసించారు. సైబరాబాద్ కార్యాలయంలో, డిసిపి క్రైమ్స్ కె . నరసింహ, ఐపీఎస్ ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో, సైబరాబాద్ , ధైర్యవంతులైన పోలీసు అధికారులను ప్రశంసించి, రివార్డులు అందజేశారు. ఫిబ్రవరి 1, 2025న, పేరుమోసిన నేరస్థుడు బతుల ప్రభాకర్ను పట్టుకునే ఆపరేషన్ సందర్భంగా, గచ్చిబౌలిలోని ఒక పబ్లో పోలీసు బృందం కాల్పులను ఎదుర్కొంది. హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి ఎడమ పాదానికి తుపాకీ గాయం కావడంతో వెంటనే చికిత్స కోసం గచ్చిబౌలిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదాలు ఉన్నప్పటికీ, ఆ బృందం ప్రభాకర్ను అరెస్టు చేసింది, అతనిపై ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో 70 కి పైగా క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా సీపీ అవినాష్ మొహంతి మాట్లాడుతూ ఏసీపీ శ్రీ శశాంక్ రెడ్డి, సీసీఎస్ మాదాపూర్ ఇన్స్పెక్టర్ సంజీవ్ కుమార్ ల అంకితభావాన్ని ప్రశంసించారు, ప్రజా భద్రతను నిర్ధారించడంలో అటువంటి ధైర్యాన్ని అభినందించారు.. సైబరాబాద్ పోలీసులు శాంతిభద్రతలను కాపాడటానికి పౌరులను రక్షించడానికి కట్టుబడి ఉన్నారన్నారు.



## వినికిడి ఆరోగ్య సంరక్షణలో

# రావుస్ హాస్పిటల్ ముందడుగు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్; భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా కూకట్ పల్లి లో డాక్టర్ రావుస్ ఈ.ఎన్. టి ఆసుపత్రిలో ఏషియన్ పసిఫిక్ కాన్ఫరెన్స్ కాక్లియర్ ఇంప్లాంట్ కాన్ఫరెన్స్ ను నిర్వహించారు ఆస్పత్రి నిర్వాహకులు. దీనిలో భాగంగా నిర్వహించిన ఈ కాన్ఫరెన్స్ లో వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు డాక్టర్లు సైంటిస్టులు పాల్గొన్నారు. భారతదేశంలో వినికిడి ఆరోగ్య సంరక్షణలో ఒక అద్భుతమైన ముందడుగుగా రావుస్ ఈ.ఎన్. టి ఆసుపత్రి వేస్తుందని నిర్వాహకులు వెల్లడించారు. దీనిలో భాగంగా అడ్వాన్స్ బయోనిక్స్ సంస్థ సహకారంతో మొట్టమొదటిసారిగా ఈ కాన్ఫరెన్స్ కూకట్ పల్లిలో నిర్వహించడం జరిగిందని రావుస్ ఈ.ఎన్. టి హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ రావు తెలిపారు. దీనిలో భాగంగా ఈ కాన్ఫరెన్స్ లో ముఖ్యంగా కాక్లియర్ ఇంప్లాంట్ ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీని ఎలా ఉపయోగిస్తారు అనే దానిపైన వక్తలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతదేశంలో ఈ.ఎన్. టి లో అత్యాధునిక వైద్యాన్ని అందించేందుకు తాము ఎప్పుడు ముందుంటామని సర్జరీల విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. పిల్లలలో పుట్టుకతో హియరింగ్ సమస్యలు ఉన్న వాటిని అత్యాధునిక వైద్యాన్ని ఉపయోగించి వైద్య చికిత్స అందించేందుకు కాన్ఫరెన్స్ ఎంతగానో ఉపయోగపడనిందన్నారు.

## విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన

# 107మంది పోలీసులకు సేవా పతకాలు

### అందజేసిన సీపీ అవినాష్ మొహంతి





మాదాపూర్,మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో ఉత్తమ సేవలను కనబరిచిన పోలీసు సిబ్బందికి శుక్రవారం సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సేవా పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ముందుగా సేవా పతకాలను అందుకున్న పోలీస్ సిబ్బందిని అభినందించారు. ప్రజా రక్షణ, విధి నిర్వహణలో అసమాన్యమైన ప్రతిభను కనబరిచిన పోలీస్ సిబ్బందిని గుర్తించడానికి ప్రతీ సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పతకాలను అందజేస్తాయన్నారు. 2024 సంవత్సరానికి గాను ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో 107 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసినట్టు తెలిపారు. 76 కాంస్య పతకాలు, అతి ఉత్కృష్ట సేవా పదక్ (2020 2024) కేటగిరీ కింద 4 బంగారు పతకాలు, ఉత్కృష్ట సేవా పదక్ (2020 2024) కేటగిరీ కింద 27 వెండి పతకాలు ఉన్నాయి. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావంతో మంచి ప్రతిభ కనబర్చి, ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సీపీ అవినాష్ మొహంతి అన్నారు. అలాగే పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్టలు వచ్చేలా విధులు నిర్వహించాలన్నారు. సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ డీసీపీ ప్రసాద్, ఎస్ బి డీసీపీ సాయిశ్రీ, సైబర్ క్రైమ్స్ డీసీపీ శ్రీ బాలా, డీసీపీ సంజయ్,ట్రా, ఏసిపి లు, ఇన్స్పెక్టర్లు మరియు ఇతర పోలీసు సిబ్బందితో సహా సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## 18న జిల్లా కార్యాలయంలో ప్రైవేట్ ఆసుపత్రులకు చట్టాలపై అవగాహన సదస్సు-డా.జె. వెంకటి



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని అనిన ప్రైవేట్ ఆసుపత్రులు ,క్లినిక్ లు,అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు, విధిగా చట్టాలపై తగిన అవగాహన కలిగి సేవలు అందించాలని, తప్పని సరిగ్గా రిజిస్టర్ చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె. వెంకటి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తగిన వసతులు, సదుపాయాలు,అర్హత కలిగిన డాక్టర్లు,సిబ్బందిచే నాణ్యమైన వైద్య సేవలను రోగులకు అందించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు,డాక్టర్లకు,రేడియోలజిస్టులకు ఈనెల 18వ తేదిన మధ్యాహ్నం 1.00 గంటలకు సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లోగల తమ కార్యాలయంలో క్లినికల్ ఏస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్,లింగ నిర్ధారణ నిషేధ చట్టం,గర్భస్రావ నిషేధ చట్టం,సరోగసి చట్టంపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు విధిగా అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమానులు,మెడికల్ డైరెక్టర్లు, రేడియోలజిస్టులు,గైనకాలజిస్టులు విధిగా హాజరు కావాలని ఆయన తెలిపారు.

# న్యాయవాది సునీల్ బాబుకు సన్మానం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ హోంగార్డ్స అధ్యక్షుడు, తాండూరు ఎమ్మెల్యే బయ్యని మనోహర్ రెడ్డి , హోంగార్డ్స కి ఉచిత న్యాయ సలహాలు అందిస్తున్న డాక్టర్ ఎన్ సునీల్ బాబుని శాలువతో సత్కరించారు.తెలంగాణ స్టేట్ హోంగార్డ్స అధ్యక్షులు కొత్వల్ దయానంద్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు తెలిపారు. హోంగార్డ్స ప్రధాన సమస్యలు, ఇతర వివాదాలను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో చర్చించారు. ఎమ్మెల్యే సహకారంతో త్వరలో ముఖ్యమంత్రిని కలవనున్నట్లు దయానంద్ తెలిపారు.



## త్యోహార్ సిల్వర్ జ్యువెలరీ గ్రాండ్ లాంచ్ - నటి అనుపమ పరమేశ్వరన్ శ్రీమతి సుచితా అహుజా




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ; నటి అనుపమ పరమేశ్వరన్ శ్రీమతి సుచితా అహుజా ఫౌండర్ త్యోహార్ సిల్వర్ జ్యువెలరీ గురువారం హైదరాబాద్లోని చందానగర్లో త్యోహార్ సిల్వర్ జ్యువెలరీ యొక్క 2వ షోరూమ్ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ త్యోహార్లోని ఆభరణాల డిజైన్ తనకు చాలా ఇష్టమని పేర్కొన్నారు. త్యోహార్ సిల్వర్ జ్యువెలరీ నుండి ఆభరణాలను కొనుగోలు చేయాలని ఆమె వినియోగదారులను కోరారు.

## ఇమాంపురాలోని శ్రీరేణుక ఏల్లమ్మ దేవాలయంలో ఘనంగా బొడ్రాయి నాభి శిలకు-వార్షికోత్సవ పూజలు



అబిడ్స్ జోన్ మేజర్‌న్యూస్ః జియాగూడ ఇమాంపురాలోని శ్రీరేణుక ఏల్లమ్మ దేవాలయంలో శుక్రవారం నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీబొడ్రాయి నాభి శిలకు,శ్రీరేణుక ఏల్లమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు,మహా యజ్ఞం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో బొడ్రాయికి ,అమ్మవారికి అభిషేకం,మహా హారతి అనంతరం మహా యజ్ఞం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ,ప్రతినిధులు జి. వినయ్‌కుమార్,వై.జస్వంత్ కుమార్,ఎం.మహేష్‌బాబు,ఆర్. బాలకిషన్,డి.సంతోష్‌కుమార్,డి. లక్ష్మినారాయణ,వి. నర్సింగ్‌రావు,సి. నర్సింగ్‌రావు,సి.బాబు,కె.శ్రీకాంత్,ఎం. దర్శన ఎం. నరేష్ పాల్గొన్నారు.





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళాలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి కుటుంబీకులతో కలిసి త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మర్రి మమత రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంట్లో నుండి బయటకు వెళ్లిన మహిళ అదృాఎశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మునగనూరు మల్లికార్జున నగర్ కాలనీలో నివాసం ఉండే సురేఖ అనే మహిళ గురువారం మధ్యాహ్నం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల, తెలిసిన వారి వద్ద వెతికిన ఆచూకి దొరకలేదు. దీంతో భర్త శంకర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# వ్యక్తి ఆత్మహత్య

హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ కట్ట మైసమ్మ కాలనీలో నివసించే సిరికొండ శివాజీ డ్రైవర్గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల అప్పులు ఎక్కువ కావడంతో మనస్థాపించింది వురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన భార్య లత 108 లో ఉస్మానియా హాస్పిటల్ కి తరలించి, చికిత్స అందిస్తుండగా మృాఎతి చెందాడు. భార్య లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## చికెన్ దుకాణాలపమీద దాడులు నిర్వహించిన నగర టాస్క్‌ఫోర్స్-నగర పోలీసుల దాడులు....ఇద్దరు అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః 600 కిలోల ఫ్రాజెన్ అండ్ స్టోరెడ్ నోక్సియస్ వ్యర్థ చికెన్‌ను నిల్వ ఉంచిన దుకాణాలమీద నగర టాస్క్‌ఫోర్స్ నార్త్ జోన్ పోలీసులు, నగర పోలీసులు,బల్దియా సానిటరి అధికార సిబ్బంది దాడులు నిర్వహించి,ఇద్దరిని అరెస్టుచేసి,వారి దుకాణాలనుంచి ఏకంగా 600 కిలోల వ్యర్థ చికెన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.... రసూల్‌పురాలోని అర్జున్‌నగర్ ప్రాంతంలో ఎం. భాస్కర్ (34),బాలంరాయిలోని అన్నానగనర్‌లో బొట్ట రవీందర్ (24)లు నడుపుతున్న దుకాణాలపై,వారి నివాసాలవద్ద ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన వ్యర్థ చికెన్ మాంసంను స్వాధీనం చేసుకుని,ఇద్దరిని అరెస్టుచేసినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ కె.సైదులు,ఎస్.ఐ.లు శ్రీనివాసులు దాసు,పి.జ్ఞానదీప్‌తోపాటు కంటోన్మేంట్ సానిటరి ఆఫీసర్లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాతా రమాబాయి జయంతి వేడుకల్లో పాల్గొనాలని చైర్మన్ వెన్నెల గద్దర్‌కు ఆహ్వాన పత్రం అందజేత



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా మండలి ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదిన సాయంత్రం హుమాయున్‌నగర్‌లోని అంబేద్కర్ కమ్యూనిటీహాల్‌లో జరిగే మాతా రమాబాయి జయంతి వేడుకల్లో పాల్గొనాలంటూ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల గద్దర్‌ను ప్రత్యేకంగా మహిళా మండలి నాయకురాళ్లుకల్సి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. మహిళా మండలి సలహాదారులు ఏర్మాల శివరాజ్,మహిళా మండలి అధ్యక్షురాలు ఏర్మాల జమున తదితరులు కల్సి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

## బంజారహిల్స్ రోడ్ నెం.12లోని టిజిఐసిసిసి బిల్డింగ్‌ను సందర్శించిన గూగుల్ ఇండియా ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగూగుల్ ఇండియా ప్రతినిధులు గూగుల్ దీప్‌మైండ్ ఉపాధ్యక్షులు చందు తోట,గూగుల్ క్లావుడ్ ఉపాధ్యక్షులు రావు సూరపాని,కంట్రీ మేనేజర్ శాలినీ పుచ్చలపల్లి,సీనియర్ డైరెక్టర్ శేషు అజ్జరావు,ప్రభుత్వ వ్యవహారాల పబ్లిక్ పాలసీ తరపున రాజేష్ రంజన్,పబ్లిక్ పాలసీ తరపున శ్రీనివాస్ కోడాలిల ప్రతినిధి బృందం గురువారం బంజారహిల్స్ రోడ్ నెం.12లోని తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (టిజిఐసిసిసి)ను సందర్శించి,ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ప్రత్యేకంగా అధ్యాయనం చేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా గూగుల్ ఇండియా ప్రతినిధులకు ఘన స్వాగతం పలికి, టిజిఐసిసిసిలోగల పోలీస్ విభాగానికి సంబంధించి,వాటి పనితీరు గురించి పూర్తి వివరాలను ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు సి.పి. పి.విశ్వప్రసాద్,జాయింట్ సి.పి. అడ్మిన్ జె.పరిమళ హానా నూతన్,ఐసిసిసి ఎస్.పి. పుష్పాతోపాటు పలువురు సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో జరిగిన జగ్నేకే రాత్‌లో శాంతిభద్రతలను పర్యవేక్షించిన నగర పోలీసు కమీషనర్ సి.వి. ఆనంద్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గురువారం రాత్రి జగ్నేకి రాత్‌ను పురస్కరించుకుని జంట నగరంలో శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండా ముందు జాగ్రత్త చర్యగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేక నగర పోలీసు ఉన్నతాధికారులతోకల్సి పాత బస్తీలో ప్రత్యేకంగా తిష్టవేసి, శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నగర పోలీసు ఉన్నతాధికారులుసైతం రాత్రంతా జాగరణ చేసి,ప్రశాంతంగా జగ్నేకి రాత్ పండుగ ముగిసేవిధంగా తమవంతు నగర పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు కిందిస్థాయి అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.